TELUGU NEWS TIMES
# తెలుగు న్యూస్ టైమ్స్
జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony,
Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 226 | గురువారం 5 డిసెంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper

## తెలుగు రాష్ట్రాల్లో కంపించిన భూమి

**తెలుగు న్యూస్ టైమ్స్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలుచోట్ల బుధవారం ఉదయం స్వల్ప భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఉదయం 7.27 నిమిషాలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.0గా నమోద్కైంది. భూకంప కేంద్రం నుంచి 225 కి.మీ పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది.**

- **ఏపీలోని విశాఖపట్నం, విజయవాడ, ఏలూరు సహా పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు**
- **ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు**



**ఏపీలోని పలు ప్రాంతాల్లో...** ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, జగ్గయ్యపేట, నందిగామ, ఏలూరు సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. తెలంగాణలో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలతోపాటు ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్, జనగామ జిల్లాల పరిధిలో ప్రకంపనలు వచ్చాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, హనుమకొండ, భూపాలపల్లితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, చర్ల, చింతకాని, నాగులవంచ, ఇల్లెందు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. ఏటూరు నాగారం మండలం శంకరాజుపల్లెలో ఓ ఇంటి గోడ కూలింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 3 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఏలూరు జిల్లా కొయ్యలగూడెం, వేలేరుపాడు, కుక్కునూరు, బుట్టయగూడెం, టి.నరసాపురం మండలం బొర్రాంపాలెం, జంగారెడ్డిగూడెం పట్టణం, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, ఎన్టీఆర్ జిల్లా నందిగామ, గంపలగూడెం, అనుముల్లంక, తిరువూరు, పెనుగంచిప్రోలు, వరంగల్ జిల్లాలోని నర్సంపేట, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం, చెన్నారావుపేట మండల కేంద్రంలో భూమి స్వల్పంగా కంపించింఇ.

**50 ఏళ్ల తర్వాత అక్కడే...** ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం పరిసరాల్లో 1969వ సంవత్సరంలో దాదాపు ఇదే తీవ్రతతో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. సుమారు 50 ఏళ్ల తర్వాత మళ్లీ ఆ తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని భూగర్భ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూమి పగుళ్లలో ఒత్తిడితో స్థానచలనం జరిగి ప్రకంపనలు వస్తుంటాయని తెలిపారు. ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లో భూ ప్రకంపనలపై తెలంగాణ విపత్తు నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ వివరణ ఇచ్చారు. ములుగు జిల్లా మేడారం వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు చెప్పారు. భూమికి 40 కి.మీ లోతులో ప్రకంపనలు వచ్చాయన్నారు. భూకంప కేంద్రం ఎక్కువ లోతులో ఉన్నందున ప్రకంపనల తీవ్రత తక్కువగా ఉందని తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం మేరకు ఎలాంటి నష్టం జరగలేదన్నారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని వివరించారు.



## 'మహా' ముఖ్యమంత్రిగా ఫడ్నవిస్

- ప్రతిష్టంభనకు తెర
- రేపు ప్రమాణస్వీకారోత్సవం!

**తెలుగు న్యూస్ టైమ్స్: మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటుపై కొద్దిరోజులుగా నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడిరది. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవిస్ పేరు ఖరారైంది. బుధవారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో ఆయన పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 5న ఆయన మహారాష్ట్ర సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపాయి.**

కోర్ కమిటీ భేటీ తర్వాత ముంబయిలోని విధాన్ భవన్‌లో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా ఉన్న నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ హాజరయ్యారు. సీఎం ఎంపికపై పార్టీ ఎమ్మెల్యేలతో వారు చర్చించారు. అనంతరం బీజేపీ శాసనసభాపక్ష నేతగా దేవేంద్ర ఫడ్నవిస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాసనసభలో మహాయుతి కూటమికి కూడా ఆయనే నేతృత్వం వహించేందుకు పార్టీల మధ్య అంగీకారం కుదిరిందని తెలిసింది. గురువారం ఆజాద్ మైదానంలో ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రధాని మోదీ సహా ఎన్డీయే కీలక నేతలు హాజరుకానున్నారు. శివసేన నేత ఏక్‌నాథ్ శిందే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని తెలుస్తోంది. బుధవారం ఈ సాయంత్రం ఈ ముగ్గురు నేతలు కలిసి రాష్ట్ర గవర్నర్‌తో సమావేశం కానున్నారు. సీఎంగా బీజేపీ నేతే ఉంటారని తొలినుంచీ ప్రచారం జరిగినా ఫడ్నవిస్ స్థానంలో ఇంకెవరిన్కైనా తీసుకుంటారా? అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. పార్టీ అధిష్ఠానం మాత్రం ఆయన వైపే మొగ్గు చూపింది. దీంతో ముఖ్యమంత్రిగా మూడోసారి ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## స్టెల్లా ఎల్ పనామా నౌకలో మరోసారి తనిఖీలు



**కాకినాడ:** రేషన్ బియ్యం నిల్వచేసిన స్టెల్లా ఎల్ పనామా నౌకలో మరోసారి తనిఖీలు చేపట్టారు. ఇందు కోసం పోర్టు, కస్టమ్స్, పౌరసరఫరాలు, పోలీసు, రెవెన్యూ అధికారులతో బృందం సముద్రంలోకి వెళ్లారు. ఈ మల్టీ డిసిప్లినరీ కమిటీ బృందం రేషన్ బియ్యం నమూనాలు సేకరించి నిజానిజాలు నిగ్గు తేల్చనుంది. నౌకలో 640 టన్నుల పేదల బియ్యం ఉన్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ గత నెల 27న ప్రకటించారు. 29న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కాకినాడ పోర్టులు సందర్శించి.. ఇక్కడి భద్రత వైఫల్యాలు, కీలక శాఖల పర్యవేక్షణ లోపాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్కడికక్కడే 'సీజ్ ద షిప్' అని ఆదేశించారు. దీంతో అందరి దృష్టి కాకినాడ పోర్టుల వైపు మళ్లింది. కాకినాడ కేంద్రంగా గత అయిదేళ్లు రెచ్చిపోయిన రేషన్ మాఫియా రెక్కలు విరిచేయాలన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. వివాదాస్పద నౌక నుంచే ప్రక్షాళనకు నిర్ణయించింది. ఈనేపథ్యంలో ఏర్పాటు చేసిన బృందం బుధవారం నౌకను పరిశీలించింది.

## ప్రత్యేక వసతులతో హాస్టళ్ల ప్రారంభం



**విల్లివాకం న్యూస్:** చెన్నై రాజధాని కళాశాలలో 2022 జూలైలో జరిగిన స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ కళాశాల ఆవరణలోనే విద్యార్థుల కోసం ప్రత్యేక వసతులతో కూడిన హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రకటన ప్రకారం చెన్నై రాజధాని కళాశాల క్యాంపస్‌లో 21 కోట్ల 60 లక్షల విద్యార్థులకు వసతి గృహాలను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌లు హాస్టళ్లను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఉంటున్న ప్రత్యేక విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారా, ఇంకా ఎలాంటి సౌకర్యాలు కల్పించాలో అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో అవసరమైన వసతులు ఉన్నాయని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ హాస్టల్ ఏర్పాటు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ భవనాలు విద్యార్థుల కోసం ప్రత్యేక భవనం మరియు ప్రత్యేక విద్యార్థుల కోసం నిర్మించబడ్డాయి.

## బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా తమిళిశై ఆందోళన



**అన్నానగర్ న్యూస్:** బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై హింసాత్మక దాడులు, ఆస్తుల దోపిడీ ఘటనలను ఖండిస్తూ, మైనారిటీ హిందువుల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని బంగ్లాదేశ్ హిందూ హక్కుల పరిరక్షణ ఉద్యమం తరపున బుధవారం ఎగ్మూర్‌లోని రాజరత్నం స్టేడియం దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. ఈ ప్రదర్శనలో ఆర్ఎస్ఎస్, హిందూ ఫ్రంట్, బిజెపి, విశ్వహిందూ పరిషత్, ఎబివిపి పాల్గొన్నారు. మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, జనతా పార్టీ సంస్థ కార్యదర్శి కేశవ వినాయకన్, ఉపాధ్యక్షుడు కారు నాగరాజన్, రాష్ట్ర కార్యదర్శి సుమతి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు దనశేఖరన్, కృష్ణకుమార్, మనోహర్, సాయి సత్యన్, కాళిదాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి లతా షణ్ముగం, వివిధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. నిరసన వేదిక వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. ప్రదర్శనకు బ్యానర్ పెట్టకుండా అడ్డుకుని ప్రదర్శనను అడ్డుకోవాలని పోలీసులు నిర్ణయించారు.




ఐఎంఎం సేవలు అమూల్యమైనవి 2లో



కోవైలో హెచ్ రాజా సహా 500 మంది అరెస్టు 4లో



# ఐఎంఎం సేవలు అమూల్యమైనవి

### ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ డేవిడ్ ఓనేసిము

**నెల్లూరు న్యూస్:** ఐఎంఎం (ఇండియన్ మిషనరీ మిషన్) అందిస్తున్న సేవలు పేద ప్రజలకుఎంతో అమూల్యమైనవి, విశిష్టమైన వని ఈసిఐ ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ జె. ఎ డేవిడ్ ఓనేసిము కొనియాడారు. ఐఎంఎం 50వ వార్షికోత్సవం (గోల్డెన్ జూబ్లీ వేడుకలు) బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ,నెల్లూరు జిల్లా, వేదాయపాలెం హౌసింగ్ బోర్డ్ లోని ఈసీఐ చర్చి ఆవరణంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఈసీఐ సౌత్ఆంధ్ర డయాసిస్ బిషప్ డాక్టర్ ఆర్కే ఏబేలు నీలకంఠ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ జె. ఎ డేవిడ్ ఓనేసిము పాల్గొని లూకా సువార్త 2:19 ఆధారంగా' భయపడకుము' దేవుని వాక్యాన్ని బోధించారు. ఐ ఎం ఎం భారతదేశంలోని 21 రాష్ట్రాలలో ఎంతో విశిష్టమైన అమూల్యమైన సేవను పేదల మధ్య నిర్వహిస్తుందని చెప్పారు. ఫాదర్ బిషప్ డాక్టర్ ఎజ్రా సర్గుణం ఎంతో మంచి ఉద్దేశ్యముతో దీర్ఘకాలికమైన ఆలోచనతో ఈ ఐ ఎం ఎం సంస్థను 50 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసి ఇప్పుడు ఆయన లేకపోయినా గోల్డెన్ జూబ్లీ పండుగ జరుపుకోవడం విశేషం అన్నారు. ఈ సందర్భంగా ఐ ఎం ఎం నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఆరుళ్ చేత రాయబడిన



అనుగ్రహం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే సండే స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేక పుస్తకాలను ఆవిష్కరించి సేవకులకు అందజేశారు. అలాగే ఐఎంఎం ద్వారా సేవకులకు బ్యాగు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎం ఎం చైర్మన్ డాక్టర్ భాస్కరన్, జనరల్ సెక్రెటరీ రెవ డాక్టర్ స్టీఫెన్ జబమారియస్, డైరెక్టర్ డాక్టర్ వెస్లీ సత్య, సౌత్ ఆంధ్ర డయాసిస్ బిషప్ కమీషనరీలు, కౌన్సిల్, 30 ఏరియా చైర్మన్ లు, 170 మంది దైవ సేవకులు, ఐ ఎం ఎం పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈసీఐ సంస్థ నిర్వాహకులను శాలువలతో సత్కరించారు. స్థానిక సంఘ కాపరి రెవరెండ్ పి.రమేష్, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, స్త్రీల సమాజం, యవనస్తులు ఏర్పాట్లను పర్యవేక్షించి సంఘం తరపున ప్రేమ విందును ఏర్పాటు చేశారు.













# గాన గంధర్వుడు ఘంటసాల కారణజన్ములు

**విల్లివాకం న్యూస్:** గాన గంధర్వుడు ఘంటసాల కారణజన్ములని పెద్దాడ సూర్య సుబ్బలక్ష్మి తెలిపారు. తమిళనాడు తెలుగు సాంస్కృతిక సంఘం, జనని సాంఘిక సాంస్కృతిక సమితి, చెన్నై, సంయుక్త నిర్వహణలో 'అమర గాయకుడు ఘంటసాల 102వ జయంతి' కార్యక్రమం బుధవారం సాయంత్రం జరిగింది. దీనికి చెన్నై పెరంబూరు, డీఆర్ బిసిసిసి మహోన్నత పాఠశాల, శ్రీముక్కాల నమ్మాళ్వార్ శ్రేష్ఠి ఆడిటోరియం వేదికయింది. కార్యక్రమంలో ముందుగా నిడమర్తి వసుంధర దేవి ప్రార్థన గీతాన్ని ఆలపించారు. జనని ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు. జనని అధ్యక్షులు డాక్టర్ నిర్మలా పళనివేలు అధ్యక్షత వహించారు. తమిళనాడు తెలుగు సాంస్కృతిక సంఘం, అధ్యక్షులు, తమ్మినేని బాబు, రెప్కో బ్యాంక్, విశ్రాంత జనరల్ మేనేజర్, వంజరపు శివయ్య, గాయకులు ఎంఆర్ సుబ్రహ్మణ్యం, ఆకాశవాణి చెన్నై కేంద్రం, పెద్దాడ సూర్య సుబ్బలక్ష్మి వక్తలుగా విచ్చేశారు. డాక్టర్ నిర్మలా పళనివేలు మాట్లాడుతూ కవీశ్వరులకు, కళాకారులకు మరణం లేదని, ఘంటసాల చిరంజీవులు, ప్రాతస్మరణీయులని అన్నారు. తమ్మినేని బాబు మాట్లాడుతూ తెలుగువారికి దక్కిన వరప్రసాదం ఘంటసాల అన్నారు. వంజరపు శివయ్య మాట్లాడుతూ ఘంటసాల తెలుగువారై పుట్టినందుకు మనమంతా గర్వపడాలని అన్నారు. ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిపారు. పెద్దాడ సూర్య సుబ్బలక్ష్మి మాట్లాడుతూ పాటకు కొత్త సవ్వడిని అందించిన గొప్ప గాయకుడు ఘంటసాల అన్నారు. ఆయన కారణజన్ములు అంటూ జీవిత విశేషాలను విపులంగా పంచుకున్నారు. ఎంఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఘంటసాల స్వరంలో మాధుర్యం మనలను ఆకట్టుకుంటుందన్నారు. రమాదేవి ఘంటసాల సుస్వర స్వరం.. పాటల సమాహారం అనే కవితను చదివి వినిపించారు. చివరిగా ఎన్ వివి సారధి వందన సమర్పణ చేశారు. కార్యక్రమ నిర్వహణ తమిళనాడు తెలుగు సాంస్కృతిక సంఘం, కార్యదర్శి, పి.ఆర్ కేశవులు చేపట్టారు. ఇందులో ఎంఆర్ సుబ్రహ్మణ్యం బృందం సంగీత విభావరి ఆహూతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గూడపాటి జగన్మోహనరావు, శ్రీ లక్ష్మీ మోహనరావు తదితర తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.







తెలుగు న్యూస్ టైమ్స్



## డిసెంబరు 5వ తేదీ....

# ఏయూకు ఒక విషాద దినం!

### భావి తరాలకు వెలుగు బాటగా మారిన ఓ రోడ్డు ప్రమాదం

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదం తర్వాత కాలంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రగతి పరిణామాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. చరిత్రకారులు విస్మరించిన ఈ ఘటన చరిత్ర పుటలు తిరగేసినపుడల్లా మన కళ్ల ముందు కదలాడుతూనే ఉంటుంది. డిసెంబరు నెల వచ్చినపుడల్లా యూనివర్శిటీ వర్గాలకే కాకుండా తెలుగువారందరికీ ఒక చేదు గుర్తుగా కనిపించి, మనస్సులను కదిలించే ఈ ఘటనను ఒక సారి అవగతం చేసుకున్నట్లయితే.... అది, 1978 డిసెంబరు 5వ తేదీ. రోజూలాగే ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, సిబ్బంది, సందర్శకులు ఎవరి పనిలో వారు నిమగ్నమై ఉన్నారు. యువతరం కేరింతలుతో పాటు కేంపస్ అంతా కోలహాలంగా ఉంది. అయితే, ఉన్నట్టుండి ఒక్కసారి నిశ్శబ్ధ వాతావరణం అలుముకుంది, అందరి గుండెల్లోనూ విషాదం నిండిపోయింది. అంతేకాకుండా ప్రశాంత విశాఖ నగరం ఉలిక్కిపడిపోయింది. కారణం, ఏయూ నుంచి బయిటకు నడుచుకొని వెళుతున్న పరిశోధకుల భవిష్యత్, బస్సు చక్రాల కింద నలిగిపోవడమే. యూనివర్శిటీ అసెంబ్లీ హాలు సమీపాన జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో యూనివర్శిటీ రీసెర్చి స్కాలర్లు ఇద్దరు దుర్మరణం పాలవడం 'వర్శిటీ వర్గాలకు తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటన విద్యార్థి, మేధావి వర్గాలను కంటతడిపెట్టిస్తూనే తీవ్ర ఆగ్రహావేశాలకు గురిచేసింది. ఈ ప్రమాదానికి ఒక ప్రైవేటు బస్సు కారణమని తెలిసి విద్యార్థిలోకం నిరసనలు వ్యక్తం చేస్తూ పలు ప్రైవేటు బస్సులను ధ్వంసం చేయడమే కాక విశాఖ సిటీలో మరికొన్ని బస్సులను తగలుబెట్టారు. ఆ ప్రమాదంలో మరణించిన కామర్స్ విభాగానికి చెందిన పి.ఎస్.ఎస్. ప్రసాద్, జువాలజీ విభాగానికి చెందిన ఎస్.అనురాధశ్రీ ల మృత దేహాలుతో ధర్నాలు చేసి నగరంలోని రోడ్డులన్నింటినీ దిగ్భందనం చేశారు. ఈ వార్త రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించడం, అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ విద్యార్థులు, పరిశోధకులు ధర్నాలు, నిరసనలుతో సంఘీభావం తెలపడం ఆంధ్రప్రదేశ్ అట్టుడికిపోయింది.

దీంతో ఈ ఘటన, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. మరోవైపు ఈ ఘటన తర్వాత ప్రైవేటు బస్సు సర్వీసులను రద్దుచేసి ప్రభుత్వమే బస్సులను నడపాలనే నినాదం రాష్ట్రవ్యాప్తంగా ఊపందుకోవడంతో, ఘటనకు తొమ్మిది నెలలకు ముందే ఏర్పడిన డా.మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వానికి ఉక్కిరి బిక్కిరి చేసింది. అప్పటి శాసనసభలో జనతా పార్టీకు సారథ్యం వహిస్తూ ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్న ఉత్తరాంధ్రకు చెందిన గౌతు లచ్చన్న కూడా సభలో దీన్ని ప్రస్తావించడంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే బస్సు సర్వీసులు నడపాలన్న డిమాండ్ ఆంధ్రాయూనివర్శిటీ నుంచి ఆంధ్రదేశమంతగా బలంగా ప్రజల్లో నాటుకోవడంతో సర్కార్‌కు మరింత కలవరపాటుకు గురిచేసింది. బస్సుల జాతీయ విధానం- కర్నూలులో అమలుపై అప్పటికే 1967లో




హైకోర్టు తీర్పుకు లోబడి కాంగ్రెస్ పార్టీకు చెందిన నీలం సంజీవ రెడ్డి తన ముఖ్యమంత్రికి రాజీనామ చేయాల్సి రావడంతో ఈ ఏయూ ఘటన అనంతరం ఊపుందుకున్న ఈ డిమాండు సర్కారును తీవ్ర ఆలోచనకు, అయోమయోనికి గురిచేసింది. అయినప్పటికీ దశలువారిగా ప్రైవేటు బస్సు సర్వీసులను రద్దుచేస్తామని ప్రభుత్వం హామీ ఇస్తూ ఉద్యమ తీవ్రతను తగ్గించింది. డా.చెన్నారెడ్డి తర్వాత వచ్చిన టంగుటూరి అంజయ్య, భవనం వెంకట్రామరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డిల సారథ్యంలోని ప్రభుత్వాలు ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టాయి. ముఖ్యపట్టణాల్లో ప్రైవేటు బస్సుల సర్వీసులను నిలుపుదల చేస్తూ వచ్చాయి. తర్వాత, 1983లో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ ప్రభుత్వం ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు బస్సు సర్వీసులను రద్దుచేసి(అంత:రాష్ట్ర తప్పించి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా బస్సులను నడిపేందుకు నిర్ణయించింది. దీంతో 1958లో నైజాం సంస్థానం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదాలించపడిన ఆర్టీసీ, తొలుత పాక్షికంగా, కార్పొరేషనుగా ఏర్పడిన తర్వాత పూర్తిగా ప్రభుత్వం అధీనంలోకి వచ్చి నేడు పలె ్లపల్లెలకు వెలుగు బాటలు నింపుతున్నాయి.

అంతటి చారిత్రత్మక, విప్లవాత్మకమైన మార్పునకు, ప్రగతికి సాక్షిగా నిలిచిన నాటి ఆంధ్రాయూనివర్శిటీ ఘటనను, అప్పటి ప్రతక్ష్య సాక్షులుగా ఉండి నేడు ఎంతో ఉన్నత శిఖరాల్లో ఉన్న వర్శిటీ వర్గాల మదిలో డిసెంబరు మాసం వచ్చినపుడల్లా కదలాడుతూనే ఉంటున్నది. అప్పటి ఘటనకు గుర్తుగా పి.ఎస్.ఎస్. ప్రసాద్, ఎస్.అనురాధశ్రీలకు నివాళిలుగా ఏయూ సైన్స్, ఆర్ట్స్, ఇంజినీరింగ్ కళాశాలల అధికారిక విద్యార్థి సంఘాలు 1979 డిసెంబరు 5వ తేదీన యూనివర్శిటీలోని అసెంబ్లీ హాలు ప్రాంగణంలో ఒక స్మృతి చిహ్నాన్ని నిర్మించారు. కానీ నేడది శిధిలావస్థకు చేరి ముళ్లపొదల్లో ఒక సమాధి రాయిగా మిగిలిపోయింది. రాష్ట్ర చరిత్రను మలుపు తిప్పిన ఈ ఘటనను మరింత రికార్డు చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి చారిత్రత్మక ఘటనలను పరిరక్షించుకున్నట్లయితే ఏయూకు, వైజాగ్ సిటీకు మరింత విశిష్టత రావడమే కాకుండా భావితరాలకు ఒక హెరిటేజ్ సంపదగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

**డా.జి.లీలావరప్రసాదరావు,**
జర్నలిజం పీజీ విభాగం,
డా.బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం.

# సంభల్ వెళ్లకుండా.. రాహుల్, ప్రియాంక గాంధీ అడ్డగింత

**దిల్లీ:** ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌లో ఇటీవల హింసాత్మక ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనల్లో బాధితులను పరామర్శించేందుకు బయల్దేరిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాను పోలీసులు అడ్డుకున్నారు. స్థానికేతరులు అక్కడికి రావడంపై ఆంక్షలున్న నేపథ్యంలో ఘాజీపుర్ సరిహద్దు వద్ద కాంగ్రెస్ ఎంపీల వాహనాలను యూపీ పోలీసులు అడ్డగించారు. రాహుల్, ప్రియాంక సంభల్ పర్యటనకు సిద్ధమైన నేపథ్యంలో ఈ బుధవారం ఉదయం నుంచే దిల్లీ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఘాజీపుర్ సరిహద్దు వద్ద భారీగా పోలీసులు మోహరించారు. బారికేడ్లను ఏర్పాటుచేశారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేతలు అక్కడికి చేరుకోగా పోలీసులు వారిని నిలువరించారు. దీంతో ప్రస్తుతం అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. మరోవైపు, ఈ పరిణామాలతో ఘాజీపుర్ సరిహద్దు వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

దీనిపై రాహుల్ గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "మేం సంభల్ వెళ్లేందుకు పోలీసులు మమ్మల్ని అనుమ తించట్లేదు. అడ్డుకుంటున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా అక్కడికి వెళ్లే హక్కు నాకు ఉంది. ఇతర నేతలతో కాకుండా ఒంటరిగా వెళ్లేందుకూ నేను సిద్ధమే. పోలీసులతో కలిసి వెళ్లేందుకైనా సిద్ధమే. కానీ, వారు అందుకు అంగీకరించడం లేదు" అని ఆయన మీడియాకు తెలిపారు. ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని మండిపడ్డారు.

అటు వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. "బాధితులను కలిసే హక్కు రాహుల్‌కు ఉంది. ఆయనను అనుమతించాలి" అని డిమాండ్ చేశారు. అయినా, పోలీసులు



వారిని అనుమతించలేదు. దీంతో చేసేదేం లేక.. కాంగ్రెస్ నేతలు అక్కడినుంచి వెనుదిరిగి దిల్లీకి వెళ్లిపోయారు.

ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ జిల్లాలో ఓ మసీదు ఉన్న స్థానంలో ఆలయం ఉందని కొందరు హిందూ పిటిషనర్లు గతంలో ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ జరిపిన కోర్టు సర్వేకు ఆదేశాలు ఇచ్చింది. ఆ సర్వే జరుగుతోన్న సమయంలోనే అల్లర్లు చెలరేగాయి. స్థానికులు, పోలీసులపై కొందరు రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పోలీసులు, అధికారుల వాహనాలకు నిప్పంటించారు. ఆ ఘర్షణల్లో ఐదుగురు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా సంభల్‌కు స్థానికేతరులెవరూ రావొద్దని జిల్లా కలెక్టర్ ఆంక్షలు విధించారు. ఇటీవల సమాజ్‌వాదీ పార్టీ, స్థానిక కాంగ్రెస్ నేతలు అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపించేశారు.

## ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం

**అమరావతి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయించారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో 2018లో వీరికీ ఈ పథకం ఉండేది. అప్పట్లో కళాశాలల్లో హాజరు గణనీయంగా పెరిగింది. 2019లో జగన్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దుచేసింది. ఇప్పుడు మళ్లీ తెదేపా అధికారంలోకి రావడంతో ఈ పథకాన్ని అమలుచేయాలని మంత్రి నిర్ణయించారు. పాఠశాల, ఇంటర్మీడి యట్ విద్యపై నిర్వహించిన సమీక్షలో ఆయన ఈ మేరకు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పదోతరగతి పూర్తిచేసిన పేద విద్యార్థుల్లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా డ్రాపౌట్స్‌ను కొంత తగ్గించే అవకాశం ఉంది. సంకల్ప్ ద్వారా చేపట్టిన మదింపు ఆధారంగా వెనుకబడిన విద్యార్థుల ను గుర్తించి.. లెక్చరర్లు, సిబ్బందిని కేర్‌టేకర్లుగా నియమించాలి. కళాశాలల్లో దెబ్బతిన్న భవనాలకు మరమ్మతులు చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని పండుగ వాతావరణం లో నిర్వహించాలి. సీఎం చంద్రబాబుతో పాటు నేనూ ఈ సమావేశానికి హాజరవుతాను" అని తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల, మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన లక్ష్యంగా స్టార్ రేటింగ్ ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. "విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే పాఠ్యాంశాల కోసం ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సలహాలు తీసుకోవాలి. విద్యార్థులకు జపనీస్ విధానంలో జీవన నైపుణ్యాలు అలవరిచేలా చర్యలు తీసుకోవాలి. పాఠశాల విద్యకు గొడ్డలిపెట్టులా గత ప్రభుత్వం తెచ్చిన జీఓ-117ను రద్దుచేయాలని నిర్ణయించిన నేపథ్యంలో మెరుగైన విధానం అమలుకు గ్రామస్థాయిలో అభిప్రాయ సేకరణ జరపాలి.

## పీపీపీ విధానంలో ఐదు టెక్స్‌టైల్ పార్కులు

**అమరావతి:** రాష్ట్రంలో పీపీపీ విధానంలో ఐదు టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది. ఈమేరకు ఏపీ టెక్స్‌టైల్స్ గార్మెంట్ పాలసీ-2024-29కి ఆమోదం తెలిపింది. రెండు లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేస్తారు. వీటిలో సూక్ష్మ యూనిట్లకు 30 శాతం, మధ్య తరహా యూనిట్లకు 20 శాతం, పెద్ద పరిశ్రమలకు 25 శాతం పెట్టుబడి రాయితీ ఇస్తారు. సీఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశం నిర్ణయాలను మంత్రులు కె.పార్థసారథి, పి.నారాయణ మీడియా సమావేశంలో వివరించారు. పలు పాలసీలు, అభివృద్ధి పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రులు వివరించారు. కాకినాడ పోర్టులో షిప్ సీజ్ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా సంప్రదించాల్సి ఉందని మంత్రి తెలిపారు.

**మంత్రిమండలి ఇతర నిర్ణయాలు..** టీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ-2024-29కి ఆమోదం. దీని కింద ఐటీ సంస్థల కోసం మౌలిక వసతులు కల్పించే డెవలపర్లకు, కో వర్కింగ్ స్పేస్, నైబర్‌హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధి చేసే వారికి పలు రాయితీలు ఇస్తారు. ఐటీ కాంప్లెక్స్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్లు అభివృద్ధి చేసే వారికి 50 శాతం కేపిటల్ రాయితీ ఇస్తారు. కో వర్కింగ్ స్పేస్‌కు రాయితీకి కనీసం 100 సీట్ల సామర్యం లేదా 10 వేల చదరపు అడుగుల కార్యాలయ సముదాయం ఉండాలి. నైబర్‌హుడ్ వర్కింగ్ స్పేస్‌కు పది సీట్ల సామర్ధ్యం లేదా వెయ్యి చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ ఉండాలి. కో-వర్కింగ్‌లో సీటుకు నెలకు రూ.2 వేలు, నైబర్‌హుడ్ వర్కింగ్ స్పేస్‌లో సీటుకు నెలకు రూ.1000 చొప్పున 6 నెలలు రాయితీ ఇస్తారు. 5 లక్షల చదరపు అడుగుల ఫ్లోర్ ఏరియా పైబడిన ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేవారికి పెట్టుబడిలో 50 శాతం రాయితీ ఇస్తారు.

## హరిద్వార్‌లోని గంగాజలం తాగడానికి పనికి రాదు



**దిల్లీ:** ఉత్తరాఖండ్ హరిద్వార్‌లోని గంగాజలానికి సంబంధించిన కీలక విషయాలని అక్కడి కాలుష్య నియంత్రణ బోర్డు తెలిపింది. ఆ నీరు తాగడానికి పనికి రావని, కేవలం భక్తులు స్నానాలకే వినియోగించవచ్చని పేర్కొంది. ప్రతినెలా 8 ప్రాంతాల్లో నీటి నాణ్యతపై పరీక్షలు నిర్వహిస్తామని.. అందులోభాగంగా హరిద్వార్ లోని నీరు 'బి' కేటగిరీలో ఉన్నట్లు గుర్తించామని వెల్లడించింది. 'కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నీటి నాణ్యతను ఐదు తరగతులుగా విభజించింది. నాలుగు పారామీటర్‌ల (పీహెచ్, ఆక్సిజన్, బయోలాజికల్ ఆక్సిజన్, కోలిఫాం బ్యాక్టీరియా) ఆధారంగా హరిద్వార్‌లో నీటిని 'బి' కేటగిరీలో ఉన్నట్లు కనుగొన్నాం. ఈ నీరు తాగడానికి పనికిరాదు. భక్తులు స్నానాలు చేయడానికి వినియోగించవచ్చు' అని యూకే పీసీబీ అధికారి రాజేంద్రసింగ్ తెలిపారు. మరోవైపు నీటి కాలుష్యంపై స్థానిక పూజారి ఉజ్వల్ పండిట్ ఆందోళన వ్యక్తంచేశారు. మానవవ్యర్థాలే గంగాజల స్వచ్ఛతను దెబ్బతీస్తున్నాయన్నారు. ఇదిలాఉండగా.. దిల్లీలోని యమునా నదిలోనూ కాలుష్యం కోరలు చాస్తోంది. నీటి కాలుష్యం వల్ల నదిలో విషపూరిత నురుగు ప్రవహిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ఈక్రమంలోనే హరిద్వార్‌లోని గంగాజలంలోనూ నాణ్యత లేకపోవడం గమనార్హం.

## డింఎంకె ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరు



**విల్లివాకం న్యూస్:** తుపాను ప్రభావంతో తీరని కష్టాల్లో కూరుకుపోయిన ప్రజలు, తిండి, తాగునీటి కొరతతో డీఎంకే పోరాటానికి దిగింది. ప్రభుత్వం జాప్యం చేసింది. డిఎంకె ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని, మరచిపోరని శాసనసభ ప్రతిపక్ష నేత, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. ఫెన్ జాల్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో, హాళ్లను క్యాంపులుగా మార్చారు మరియు వారి ఇళ్ల నుండి తీసుకువచ్చిన ప్రజలకు వసతి కల్పించారు. విపత్తుల సమయంలో, సరైన తాగునీరు, ఆహారం మరియు నివాసంతో సహా ప్రజల కనీస అవసరాలను కూడా డీఎంకే సరిగ్గా నెరవేర్చలేకపోయింది. ప్రభుత్వానికి నా తీవ్ర ఖండన తెలియజేస్తున్నాను. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రజలకు నిత్యావసరాలను నిరంతరాయంగా సరఫరా చేసేందుకు ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

## ఉద్యోగి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం




**విల్లివాకం న్యూస్:** తిరువణ్ణామలై జిల్లాలో ఫెన్ జాల్ తుఫాను కారణంగా మరణించిన విద్యుత్ బోర్డు ఉద్యోగి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఆదేశించారు. ఈ మేరకు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటన ఇలా ఉంది. గత ఆదివారం రాత్రి ఫెన్ జాల్ తుఫాను సమయంలో తిరువణ్ణామలై పవర్ డిస్ట్రిబ్యూషన్ సర్కిల్ సబ్ స్టేషన్ పరిధిలోని అందంబల్లం ట్రాన్స్‌ఫార్మర్‌లో విద్యుత్ అంతరాయాన్ని సరిచేయడానికి వెరయూర్ డివిజన్ నుండి వెళ్లిన ఎలక్ట్రిసిటీ బోర్డు ఉద్యోగి అన్నామలై మృతి చెందాలని ఇది విద్యుత్ బోర్డుకు ఆయన కుటుంబానికి తీరని లోటని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. అన్నామలై వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు మరియు సహోద్యోగులకు నా ప్రగాఢ సానుభూతి మరియు సంతాపాన్ని తెలియజేస్తున్నాను. అన్నామలై కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5 లక్షలు ఇవ్వాలని, మరణించిన అన్నామలై కుటుంబంలోని వ్యక్తికి తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డులో ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించాను.

## రాయచోటిలో విషాదం..

### తరగతిగదిలోనే కుప్పకూలిన ఉపాధ్యాయుడు

**రాయచోటి:** కడప జిల్లా రాయచోటిలోని కొత్తపల్లి ఉర్దూ హైస్కూల్లో తరగతి గదిలోనే ఉపాధ్యాయుడు కుప్పకూలాడు. విద్యార్థులు అల్లరి చేస్తుండగా వారిపై కేకలు వేసే సమయంలో ఉపాధ్యాయుడు ఎజాస్ అహ్మద్ కుప్పకూలినట్లు తెలుస్తోంది. రాయచోటి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అయితే, తన భర్తది గుండెపోటు కాదని.. తరగతి గదిలో ముగ్గురు విద్యార్థులు బలంగా కొట్టడం వల్లే చనిపోయాడని ఆరోపించారు. బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఉపాధ్యాయుడి భార్య రెహమూన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించేందుకు పోలీసులు యత్నిస్తున్నట్లు సమాచారం.




# కోవైలో హెచ్ రాజా సహా 500 మంది అరెస్టు

**గిండి న్యూస్:** బెంగాల్‌లో హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ హిందూ సంస్థలు, బీజేపీ తరపున తమిళనాడు వ్యాప్తంగా బుధవారం నిరసన ప్రదర్శన జరిగింది.కోయంబత్తూరులోని దాదాబాద్ ప్రాంతంలో బీజేపీ బంగ్లాదేశ్ హిందూ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. నిరసన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రమేష్‌కుమార్ నాయకత్వం వహించారు. బీజేపీ కార్యవర్గ హెచ్.రాజా ప్రత్యేక ఆహ్వానితునిగా పాల్గొన్నారు. కోయంబత్తూరు జిల్లాకు చెందిన నిర్వాహకులు మరియు వాలంటీర్లతో సహా 500 మందికి పైగా నిరసనలో పాల్గొన్నారు.బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ, సరైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు తమ చేతుల్లో బ్యానర్లు పట్టుకుని పలు నినాదాలు చేశారు.ఈ నిరసనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. అనుమతిని ఉల్లంఘిస్తూ నిన్న నిరసన చేపట్టారు. నిరసన సందర్భంగా కట్టూరు డిప్యూటీ కమిషనర్ గణేశన్ ఆధ్వర్యంలో 100 మందికి పైగా పోలీసులు మోహరించి బందోబస్తులో నిమగ్నమయ్యారు. నిరసనలో పాల్గొన్న బీజేపీ కార్యవర్గ హెచ్.రాజా, జిల్లా అధ్యక్షుడు రమేష్‌కుమార్‌తోపాటు 500 మందికి పైగా బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి వ్యాన్‌లో ఎక్కించారు. అనంతరం సమీపంలోని కళ్యాణ మండపంలో బస చేశారు. నిరసనల కారణంగా ఆ ప్రాంతంలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

## మెస్సయ్య ఫైర్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో దైవ సేవకులకు నిత్యవసర వస్తువుల పంపిణీ





**చెన్నై న్యూస్:** చెన్నై కోరుక్కుపేటలోని మెస్సయ్య ఫైర్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో దైవ సేవకులకు, బియ్యం, నిత్యవసర వస్తువులను బుధవారం రాత్రి పంపిణీ చేశారు. మెస్సయ్య ఫైర్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు బ్రదర్ జి జాన్, దంపతులు చెన్నై లో దేవుని సేవ చేస్తున్న దైవ సేవకులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా బియ్యం బస్తా, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ సంతోషముతో క్రీస్తు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఉద్దేశంతో దేవుని సేవ చేస్తున్న దైవ సేవకుల కుటుంబాలకు తనవంతు సహాయంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు దైవ సేవకులు పాల్గొన్నారు.

## భారత్‌ను వణికించిన వ్యాధులు

**దిల్లీ: 2024వ సంవత్సరంలో చివరి దశకు చేరుకున్నాం. ఈ ఏడాదిలో దేశంలో కొన్ని నూతన వ్యాధులు అందరినీ వణికించాయి. నిపా, జికా, క్రిమియన్-కాంగో బ్లీడింగ్ ఫీవర్‌తో పాటు క్యాస్నూర్ ఫారెస్ట్ డిసీజ్ వ్యాప్తి అందరినీ ఆందోళనకు గురిచేసింది.**

**నిపా వైరస్:** దీనిని జూనోటిక్ పారామిక్సోవైరస్ అని అంటారు. ఇది ఆగ్నేయాసియాలో కనిపిస్తుంది. భారతదేశంలో ఈ వైరస్ వ్యాప్తి తొలిసారిగా 2018 మేలో కేరళలో కనిపించింది. ఈ వైరస్ గబ్బిలాలు లేదా పందుల ద్వారా వ్యాప్తిచెందుతుంది.

**జికా వైరస్:** ఏడెస్ ఈజిప్టి ద్వారా ఈ వైరస్ వ్యాప్తి చెందుతుంది. భారతదేశంలో తొలిసారిగా 2021 జూలైలో కేరళలో ఈ వైరస్ కనిపించింది.

**క్రిమియన్-కాంగో హెమరేజిక్ ఫీవర్:** గుజరాత్, రాజస్థాన్, కేరళ, ఉత్తరప్రదేశ్‌లలో తొలిసారిగా ఈ వైరస్ కనిపించింది.

**చండీపురా వైరస్:** దోమలు, పేలు, ఈగల ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుంది. భారతదేశంలో తొలిసారిగా 1965లో మహారాష్ట్రలో ఈ వైరస్ కనిపించింది. 2024లో పలు రాష్ట్రాల్లో ఈ వైరస్ కేసులు కనిపించాయి.

**డెంగ్యూ:** ఏడెస్ ఈజిప్టి లేదా ఏడెస్ ఆల్బోపిక్టస్ ద్వారా డెంగ్యూ వ్యాప్తి చెందుతుంది. భారతదేశంలో మొదటి ఈ కేసు తొలిసారిగా 1780లో చెన్నైలో కనిపించింది. 2024లో పలు రాష్ట్రాల్లో డెంగ్యూ కేసులు నమోదయ్యాయి.

**జపనీస్ ఎన్సెఫాలిటిస్:** భారతదేశంలో ఎమర్జింగ్ వైరల్ ఇన్ఫెక్షన్ 2024లో తొలిసారిగా కనిపించింది.

**క్యాస్నూర్ ఫారెస్ట్ డిసీజ్ (కేఎఫ్‌డీ):** భారతదేశంలో విస్తరిస్తున్న వైరల్ ఇన్ఫెక్షన్‌గా కేఎఫ్‌డీ మారింది.

## గంజాయి కేసులో నటుడు మన్సూర్ ఆలీఖాన్ కొడుకు అరెస్టు



**అన్నానగర్ న్యూస్:** మెథాంఫెటమైన్, మ్యాజిక్ మష్రూమ్‌లు వాడినందుకు నటుడు మన్సూర్ అలీఖాన్ కొడుకు సహా 4 మందిని అరెస్ట్ చేశారు.అలీఖాన్ తుగ్లక్, సేతు షాయ్, మహ్మద్ రియాజ్ అలీ, ఫైసల్ అహ్మద్ తదితర నలుగురిని తిరుమంగళం పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక పోలీసులు రెండో రోజు విచారిస్తున్నారు.2019 లో, నటుడు మన్సూల్ దర్శకత్వం వహించిన చిత్రం, అలీ ఖాన్ ప్రధాన పాత్ర పోషించింది. ఇదిలా ఉండగా గత నెల 3వ తేదీన పోలీసులకు పట్టుబడిన కార్తికేయ ఆన్‌లైన్‌లో గంజాయిని కొనుగోలు చేసి వినియోగించడమే కాకుండా విక్రయానికి కూడా పాల్పడుతున్నట్లు సమాచారం. మంగళ వారం కూడా అలీఖాన్ తుగ్లక్ మ్యాజిక్ మష్రూమ్, మెథాంఫెటమైన్ సహా డ్రగ్స్ వాడినట్లు విచారణలో తేలింది. ఇప్పటికే ప్రైవేట్ కాలేజీ విద్యార్థులతో సహా 10 మందిని జేజే నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారితో జరిపిన విచారణలో ఆన్‌లైన్‌లో గంజాయిని వినియోగించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తేలింది. కాగా, అరెస్టయిన వారికి వైద్య పరీక్షల్లో అలీకాన్ తుగ్లక్ గంజాయి వాడినట్లు పోలీసులకు సమాచారం అందింది. అనంతరం 2వ రోజు విచారణ జరిగింది.




